ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.05.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూ ఢిల్లీలోని ఎయిమ్స్ - దేశంలోనే వైద్య ఆవిష్కరణలకు, అత్యున్నత ఆరోగ్య సేవలకు ప్రధాన కేంద్రంగా ఆవిర్భవించిందని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు.
2. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఏర్పడిన ఇంధన సరఫరా అంతరాయాలను ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు.
3. తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని TVK ప్రభుత్వం అసెంబ్లీలో ఈరోజు తన మెజారిటీని నిరూపించుకోనుంది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 82 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది.

--------------------------

**REV VICE PREZ - AIIMS**

న్యూ ఢిల్లీలోని ఎయిమ్స్ - దేశంలోనే వైద్య ఆవిష్కరణలకు, అత్యున్నత ఆరోగ్య సేవలకు ప్రధాన కేంద్రంగా ఆవిర్భవించిందని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు. నిన్న న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఎయిమ్స్ 51వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ రాధాకృష్ణ.... సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో ఉంటూనే, ఎయిమ్స్ ఆధునిక వైద్యంలో, రోగుల సంరక్షణలో, అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పిందని కొనియాడారు. కొవిడ్

మహమ్మారి సమయంలో చూపిన పట్టుదల నుండి గ్రామీణ ఆరోగ్య సేవల వరకు, ఎయిమ్స్ అనే బ్రాండ్ దేశంలోనే కాకుండా ఆగ్నేయాసియా ప్రాంతమంతటా నమ్మకానికి చిహ్నంగా మారిందని అన్నారు.

క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లో ఎయిమ్స్ కేవలం రెండేళ్లలోనే 40 స్థానాలు పెకి ఎదిగి ప్రపంచవ్యాప్తంగా 105వ స్థానానికి చేరుకుందని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే ఇది టాప్ 100లోకి ప్రవేశించి, భవిష్యత్తులో ప్రపంచంలోనే నంబర్ వన్ సంస్థగా ఎదుగుతుందన్న ధీమా వ్యక్తం చేశారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా మాట్లాడుతూ.... గత 11 ఏళ్లలో ఎయిమ్స్ లో రోగుల సంరక్షణ మౌలిక సదుపాయాల కోసం **2 వేల 800 కోట్ల రూపాయలు** ఖర్చు చేసినట్లు వెల్లడించారు. 2014లో దేశంలో కేవలం 7 ఎయిమ్స్ సంస్థలు ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య **23కు** పెరిగిందని తెలిపారు. దేశంలోని మెడికల్ కాలేజీల సంఖ్య 2014లో 390 ఉండగా, ప్రస్తుతం అవి **825కు** చేరాయని వివరించారు.

**Byte- Jagat Prakash Nadda**

**NSD**

-----------------------------------

## HARDEEP PURI-ENERGY SUPPLY

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఏర్పడిన ఇంధన సరఫరా అంతరాయాలను ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. ప్రజలపై కనిష్ట భారాన్ని మోపుతూనే, దేశీయ ఉత్పత్తిని 36 వేల నుండి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని, ఇది ఒక అద్భుతమైన విజయమని ఆయన పేర్కొన్నారు. CII వార్షిక సదస్సులో ప్రసంగిస్తూ మంత్రి.... భారతదేశ చమురు కంపెనీలు ప్రతిరోజు 1,000 కోట్ల రూపాయల నష్టాన్ని చవిచూస్తున్నాయని, మొత్తం అండర్-రికవరీ లక్షా 98 వేల కోట్ల రూపాయలకు చేరుకోనుందని ఆయన వెల్లడించారు.

సరఫరా పరంగా ఎటువంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేస్తూ, ప్రస్తుతం మన దేశంలో 60 రోజులకు సరిపడ ముడి చమురు, LNG, 45 రోజుల ఎల్‌పిజి నిల్వలు ఉన్నాయని తెలిపారు.

ప్రపంచ ఇంధన అవసరాలలో 20 శాతం వాటా **హార్ముజ్ జలసంధి** ద్వారానే సరఫరా అవుతుందని, వివరించారు. దిగుమతులపై పెట్టే ఖర్చును తగ్గించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన సూచనలను ప్రజలు పాటించాలని మంత్రి కోరారు.

**NSD**

------------------------------------

**NEET-CBI**

నీట్ పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల కేసులో నిందితుడు శుభమ్ ఖైర్నార్‌ను సిబిఐ తన కస్టడీలోకి తీసుకుంది. వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ UG 2026 పరీక్షలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో, ప్రభుత్వం నిన్న ఈ పరీక్షను రద్దు చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని సిబిఐని ఆదేశించింది. ఒక ప్రైవేట్ కోచింగ్ సంస్థ నిర్వహించిన మాక్ టెస్టులో అడిగిన 42 ప్రశ్నలు - అసలు నీట్ పేపర్‌లోని ప్రశ్నలతో సరిపోలాయని ఆరోపిస్తూ ఒక విద్యార్థి తండ్రి లాతూర్ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణ విచారణ జరిపి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అమోల్ తాంబే ఆదేశించారు. దీంతో రాజస్థాన్ పోలీసులు ఇప్పటివరకు 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కుంభకోణానికి సూత్రధారిగా భావిస్తున్న మనీష్‌ను నిన్న జైపూర్‌లో అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు, ఈ నెల 7న సీకర్ కు చెందిన కెరీర్ కౌన్సెలర్ రాకేశ్ కుమార్‌తో సహా ఐదుగురిని డెహ్రాడూన్‌లో అరెస్టు చేశారు. మరుసటి రోజు నలుగురు నీట్ అభ్యర్థులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

**NSD**

------------------------------------

**TN-FLOOR TEST**

తమిళనాడులో ఈరోజు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని TVK ప్రభుత్వం అసెంబ్లీలో తన మెజారిటీని నిరూపించుకోనుంది. బల పరీక్షకు ముందు మద్దతును కూడగట్టుకునేందుకు ముఖ్యమంత్రి తన మద్దతుదారుల నాయకులతో వరుస సమావేశాలు జరిపారు. మిత్రపక్షాలతో పాటు, AIADMK నుంచి విడిపోయిన వర్గం, అమ్మ మక్కల్ మున్నేట్ర

కజగం ఏకైక ఎమ్మెల్యే ఎస్. కామరాజ్ మద్దతును టీవీకే ప్రభుత్వం పొందింది. ప్రస్తుతం అసెంబ్లీలో టీవీకేకు సుమారు **150 మంది ఎమ్మెల్యేల** మద్దతు ఉంది.

ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే విషయంలో నిన్న ఏఐఏడీఎంకే రెండు వర్గాలుగా విడిపోయింది. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి నేతృత్వంలోని వర్గం టీవీకే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వకూడదని తమ ఎమ్మెల్యేలను ఆదేశించింది. పార్టీ విప్‌ను ఉల్లంఘించిన ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు పడుతుందని సీనియర్ నేత అగ్రి కృష్ణమూర్తి హెచ్చరించారు. 30 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని చెప్పుకుంటున్న మరో వర్గం, **ఎస్.పి. వేలుమణి**ని తమ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంది. మాజీ మంత్రి సి.వి. షణ్ముగం నివాసంలో సమావేశమైన అనంతరం, తాము విశ్వాస పరీక్షలో టీవీకే ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని షణ్ముగం ప్రకటించారు.

టీవీకే ప్రభుత్వానికి మద్దతు ప్రకటించినందుకు గాను, AMMK ఏకైక ఎమ్మెల్యే ఎస్. కామరాజ్‌ను ఆ పార్టీ నుంచి బహిష్కరించారు.

**NSD**

-----------------------------------

**EDUCATION MINISTRY - DHARMENDRA PRADHAN**

వచ్చే ఏడాది జూన్ 14 నుండి 16 వరకు ఫ్రాన్స్ లోని నీస్ నగరంలో జరగనున్న అంతర్జాతీయ ఆవిష్కరణల కార్యక్రమం “భారత్ ఇన్నోవేట్స్ 2026” సన్నాహకాల్లో భాగంగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిన్న న్యూ ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణల ద్వారా ప్రపంచ సహకార అవకాశాలను చర్చించడానికి ఈ సమావేశంలో వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రసంగిస్తూ .... భారత్ కేవలం సాంకేతిక మార్కెట్‌గానే కాకుండా, సాంకేతికతను అభివృద్ధి చేసే దేశంగా, నమ్మకమైన అంతర్జాతీయ భాగస్వామిగా ఎదుగుతోందని అన్నారు. పరిశోధన, అభివృద్ధి, జాతీయ, అంతర్జాతీయ సవాళ్లకు పరిష్కారాలను కనుగొనడం ఇప్పుడు ఒక

ప్రాధాన్యత అంశంగా మారిందని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం 2020, అటల్ ఇన్నోవేషన్ మిషన్ వంటి కార్యక్రమాలు యువతలో విశ్లేషణాత్మక ఆలోచనలు, విజ్ఞానాన్ని ప్రోత్సహిస్తున్నాయని మంత్రి అన్నారు.

**S/B - DHARMENDRA PRADHAN**

**NSD**

-----------------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 82 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 14.5 ఓవర్లలో కేవలం 86 పరుగులకే ఆలౌటైంది. గుజరాత్ ప్లేయర్ కాగిసో రబడాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

కాగా ఈరోజు రాయ్‌పూర్‌లో జరగనున్న మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-----------------------------------

**TAPAN EP-I 12-05-2026**

**REV VICE PREZ - AIIMS**

**Vice President C P Radhakrishnan has said that All India Institute of Medical Sciences, AIIMS New Delhi has emerged as the nation’s primary engine of medical innovation and healthcare excellence. Addressing the 51st Convocation Ceremony of AIIMS at Bharat Mandapam in New Delhi today, the Vice President said that AIIMS has set the highest standards of patient care and modern medicine while continuing to remain remarkably affordable for the common people.He observed that from pandemic resilience to rural healthcare outreach, the AIIMS brand**

**has become synonymous with trust and integrity across India and the South-East Asian region.The Vice President stated that AIIMS is now establishing global benchmarks in healthcare and medical education.**

**( Byte- Vice President)**

**Referring to the QS World Rankings, the Vice Presidnet noted that AIIMS has climbed 40 places in just two years to reach 105th globally. He expressed confidence that the institute would soon enter the top 100 and one day emerge as the world's number one institution. Highlighting the expansion of AIIMS institutions across the country under the leadership of Prime Minister Narendra Modi, the Vice President said that this expansion has significantly strengthened healthcare delivery in underserved regions. He also appreciated the efforts of the Ministry of Health towards establishing more medical and nursing colleges across the country to improve access to medical education. The Vice President also called upon AIIMS graduates to lead healthcare with empathy and integrity.**

**(Byte - C P Radhakrishnan)**

Speaking on the occasion, Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda said that AIIMS New Delhi is not only an institution but is also a brand name in the healthcare sector. He said, it has positioned itself as one of the pioneer institutions of medical education, patient care and research. He said, in the last eleven years, an amount of two thousand 800 crore rupees has been spent in AIIMS for creating patient care infrastructure. He said, since the Narendra Modi government took over in 2014, the number of AIIMS has increased from seven to 23 in the country. He also informed that the number of medical colleges in the country has increased from around 390 in 2014 to 825 at present. The Minister said that the number of medical seats has also increased to over one lakh 25 thousand, and the government has also decided to add 75 thousand more seats in the next two to three years.

**( Byte- Jagat Prakash Nadda)**

Describing AIIMS as a leader in path-breaking clinical research, a pioneer in surgery, and innovative in technological innovation, the Minister said the institute continues to set benchmarks in healthcare delivery.

**(Byte - Jagat Prakash Nadda)**

**During the convocation, AIIMS New Delhi conferred Lifetime Achievement Awards on five distinguished former faculty members in recognition of their exceptional contributions to medical science, education, research, and patient care. Besides, a total of 523 degrees were also awarded to students across undergraduate, postgraduate, super-specialty, doctoral, nursing, and allied health sciences programmes.**

<><>ANAND/DIPENDRA/2003 hrs

**JEETENDRA NP-I 12.05.2026**

**HARDEEP PURI-ENERGY SUPPLY**

Union Minister for Petroleum and Natural Gas Hardeep Singh Puri has said that the government has handled the energy supply disruptions due to West Asia crisis by putting minimum burden on people and ramped up domestic production from 36,000 to 54,000 metric tons which is "mind-boggling". Speaking at the CII Annual Summit, he said India's oil companies are losing Rs 1,000 crore every day and the under recovery is going to be Rs 1,98,000 crore. He said India has 60 days of crude, 60 days of LNG, and 45 days of LPG and there is no problem on the supply side.Referring to West Asia conflict, Puri said 20% of global energy used to come from the Strait of Hormuz.The Union Minister said urged people to follow the suggestions given by Prime Minister Narendra Modi so that money spent on imports comes down.

**ANI/0222HRS**

**JEETENDRA:MS NP-I**
**12-05-2026**

**EDUCATION MINISTRY - DHARMENDRA PRADHAN**

Ministry of Education today organised a high-level diplomatic interaction on Bharat Innovates 2026 in New Delhi as part of preparations for the global innovation event scheduled to be held in Nice, France from 14th to 16th June next year under the India-France Year of Innovation. The interaction brought together ambassadors, high commissioners,

diplomats and government officials to discuss opportunities for global collaboration through India's growing innovation ecosystem.

Addressing the event, Education Minister Dharmendra Pradhan said India is emerging as one of the leading countries shaping future growth and is evolving from being a technology market to becoming a technology developer and a trusted global partner. He added that innovation has become a national priority with a strong focus on research, development and solutions for national and global challenges. The Minister highlighted that initiatives such as the National Education Policy 2020 and Atal Innovation Mission are promoting critical thinking, entrepreneurship and knowledge creation among the youth. He said Bharat Innovates 2026 will serve as a global platform bringing together innovators, investors, institutions, industries and governments for collaboration and partnerships.

Emphasising India's approach of innovation for inclusion, Mr Pradhan noted that India aims to provide scalable, affordable and inclusive solutions for the world, particularly the Global South. Inviting the international community to participate in Bharat Innovates 2026, he said India seeks growth through cooperation and collaboration, while reiterating the vision that technology must serve humanity.

Speaking at the event, Foreign Secretary Vikram Misri described Bharat Innovates as an important initiative in technology, innovation and research collaboration, while Secretary Higher Education Vineet Joshi said the platform will showcase India's higher education institutions, research parks and startup ecosystem to global stakeholders.

**<><>ROHAN/PRIYA/2212HRS**

**TRIPTI MP-I 13-05-2026**

**TN-FLOOR TEST**

In Tamil Nadu, the TVK government is scheduled to prove its majority in the Assembly today. Chief Minister C. Joseph Vijay has been holding meetings with leaders of supporting parties to consolidate support ahead of the floor test. Along with the backing from allies, the TVK Government has secured the support from the breakaway faction of AIADMK and the lone MLA of Amma Makkal Munnetra Kazhagam, S. Kamaraj. The TVK now has support of around 150 MLAs in the Assembly.

Meanwhile, in a dramatic turn of events in the political situation in Tamil Nadu yesterday, the All India Anna Dravida Munnetra Kazhagam split into two groups over extending support to the Government. The faction led by former Chief Minister and party General Secretary Edappadi K.

Palaniswami has directed party MLAs not to support the TVK Government. Senior leader Agri Krishnamurthy warned that any MLA violating the party whip would face expulsion. The other faction claiming the support of 30 MLAs has elected S. P. Velumani as the AIADMK Legislature Party leader. Leaders of the faction met the media yesterday after a meeting at former Minister C. V. Shanmugam's residence. Shanmugam announced that the group would support the TVK Government during the trust vote.

The lone MLA of Amma Makkal Munnetra Kazhagam, S. Kamaraj was expelled from the party after announcing to support to TVK government.

**CB/0538**

**TRIPTI MP-II 13-05-2026**

**IPL CRICKET**

In IPL Cricket, Gujarat Titans defeated Sunrisers Hyderabad by 82 runs to take the top position in the points table with a compelling all-round show in Ahmedabad last night. Chasing the target of 169 runs, Sunrisers Hyderabad were all out for 86 runs in 14.5 overs. For Gujarat Titans, Kagiso Rabada and Jason Holder scalped three wickets, Prasidh Krishna took two wickets while Mohammed Siraj and Rashid Khan claimed a wicket each. Kagiso Rabada was declared Player of the Match.

Earlier, put into bat first, Gujarat posted 168 runs for the loss of 5 wickets in their allotted 20 overs. Sai Sudharsan with 61 and Washington Sundar with 50 runs were the top scorer. For Sunrisers Hyderabad, Praful Hinge and Sakib Hussain scalped two wickets and skipper Pat Cummins took a wicket.

In today's match, Royal Challengers Bengaluru will take on Kolkata Knight Riders in Raipur. The match will begin at 07:30 PM.

<<>>

**VISHAL/NET/CB/0438**

**TRIPTI MP-I 13-05-2026**

**NEET-CBI**

The Central Bureau of Investigation (CBI) has taken into its custody, Shubham Khairnar in connection with the alleged NEET paper leak.

Shubham was detained from Nashik in Maharashtra yesterday by the crime branch unit of Nashik Police on request of Rajasthan Police.

The NEET (UG) 2026 exam for admission to undergraduate courses in medical colleges, held on 3rd of this month, was cancelled yesterday amid allegations of paper leak. The government asked the CBI to carry out a comprehensive inquiry into the irregularities.

In a related development, a parent of a NEET-UG 2026 candidate has filed a complaint with the Latur SP Office, alleging that a private coaching institute conducted a mock test before the exam in which 42 questions reportedly matched those asked in the actual NEET paper. SP Amol Tambe directed Sub-Divisional Police Officer to conduct an immediate inquiry and initiate legal action against those found guilty. The Latur police administration has appealed to citizens to come forward with any information or evidence related to the NEET paper leak case.

Earlier, Rajasthan Police Special Operations Group detained 15 people during investigations into the suspected network and money trail. The Special Operations Group yesterday detained an alleged mastermind, Manish, from Jaipur. On 7th of this month five persons, including Sikar-based career counsellor Rakesh Kumar were arrested from Dehradun and four NEET aspirants were arrested the next day.

**<<>> CB/ PTI/ 0643**